

కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
సోమవారం 09, నవంబర్ 2026

తెలంగాణ గేయ రచయిత

అందెశ్రీకి నివాళి

వనం నాగయ్య, కెరటం న్యూస్

తెలంగాణ మలి దశ ఉద్యమకారులు, తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక పాటలను అందించిన అందెశ్రీ కన్నుమూసి నేటికీ ఒక సంవత్సరం అయినది. 1961 లో వరంగల్ జిల్లా ముదునూరు మండలం రేబర్తి గ్రామంలోఅందెశ్రీ పుట్టినారు. మీరు గొడ్లగాచుకుంటూ సుతారి పని చేస్తూ అక్షరం రాని జ్ఞాని అక్షరాలు మొలకేసి ఎదిగిన వ్యక్తి అందెశ్రీ వీరు మలిదశ ఉద్యమంలో జన జాతరలో మన గీతం జయకేతనమై ఎగరాలి జన్జా మారుత జన నినాదమై జే గంటలు మ్రోగించాలి ఒకటే జననం ఒకటే మరణం.. అనే పాటతో పాటు కొమ్మ చెక్కితే బొమ్మరా కొలిసి మొక్కితే అమ్మరా అనే పాట మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు..చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి నవ్వుల్లో నాగమల్లి నా పల్లె.. మరెన్నో పాటలతో పాటు జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే రాష్ట్ర గీతం అందించిన అందెశ్రీకి ఖమ్మం జిల్లా ఉద్యమ కారులు కవులు గాయకులు, రచయితలు తెలం గాణ సాంస్కృతిక సారథులు జానపద కళాకారులు జర్నలిస్టులు మేధావులు ప్రజా సంఘాల నాయ కులు పాల్గొని వారికి ఘనమైన నివాళులర్పించారు ఈ కార్య క్రమానికి టిఎస్ఎస్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాగి వెంకన్న అందె శ్రీ వర్ధంతి సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులతో పాటు ఉద్యమ కారులు డోకుపత్తి సుబ్బారావు దేవిరెడ్డి విజయ్ బొబ్బిలి భరత్ చంద్ర వి ఫైవ్ కెవి గాజుల రవికుమార్ అడ్వకేట్ నరేందర్ కాసాని నాగేశ్వరరావు కవి కృష్ణ తెలంగాణ సాంస్కృతి సారథులు పమ్మి రవి ఫైర్ రవి తెలంగాణ ఉద్యమ నాయకులు దాసరి శ్రీను సుంచు వెంకటేశ్వర్లు మరో కవి కృష్ణ అందెశ్రీ గారి గురించి స్మరించుకుంటూ మలిదశ ఉద్యమాలకు వారి పాటలు గల్లి గల్లిన పల్లె పల్లెను మారుమోగినవి తెలంగాణ రావటం కోసం వారి పాటలు చాలా అద్భుతంగా ప్రజల్లోకి వెళ్లినవి ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులను అందర్నీ స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించినారు

